దరఖాస్తు చేసుకోండి

కాసిపేట, జూన్ 22 : కాసిపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో 6,8,9,10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అందె నాగమల్లయ్య పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష కోసం కాసిపేట మండల విద్యార్థిని, విద్యార్థులు తెలంగాణ మోడల్ స్కూల్ ఆఫ్ లైన్ ద్వారా జూన్ 25 లోపు కాసిపేట మోడల్ స్కూల్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

స్పీడ్ బ్రేకర్ ఏర్పాటుకు రోడ్డు పరిశీలన

కాగజ్‌నగర్, జూన్ 22: కాగజ్‌నగర్ పట్టణంలోని ఈఎస్ఐ వాటర్ ట్యాంక్ మూల మలుపు, శివాజీ చౌక్, రాజీవ్ గాంధీ చౌరస్తాలలో స్పీడు బ్రేకర్లు ఏర్పాటు కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య పాలకవర్గం సభ్యులతో కలిసి రోడ్డు పరిశీలించారు. సిర్పూర్ పేపర్ మిల్లు సౌజన్యంతో స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ రమాదేవి, మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగీర్, నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది ఉన్నారు.

ఊరు పోచమ్మ కొలుపు

చెన్నూర్ రూరల్, జూన్ 22: మండలంలోని ఎర్రగుంటపల్లి, నాగాపూర్ గ్రామాల్లో శనివారం ఊరి పోచమ్మ కొలుపు ప్రారంభించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ కొలుపు కొనసాగుతుందని గ్రామస్తులు తెలిపారు. కొమ్మెర, రచ్చపల్లి, ముత్తారపుపల్లి, పొక్కూర్, బీరెల్లి గ్రామాలకు వెళ్లే వాహనదారులు అంగ్రాజ్‌పల్లి మీదుగా వెళ్లాలని సూచించారు. వానలు కురిసి, పంటలు బాగా పండాలని పూజలు చేస్తున్నట్లు మాజీ సర్పంచులు అన్నల తిరుపతి, బండారి సత్యనారాయణ, మడక స్వప్న తెలిపారు.

పోలీస్‌ల స్పెషల్ డ్రైవ్

చెన్నూర్ టౌన్, జూన్ 22 : చెన్నూర్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అంబేద్కర్ చౌక్ నుంచి పెద్ద చెరువు వరకు రోడ్డుపై నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన ఐదు కార్లు, 30 ద్విచక్రవాహనదారులకు జరిమానా విధించారు. పది మంది దుకాణా యజమానులపై కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రవీందర్, ఎస్ఐలు శ్వేత, వెంకటేశ్వర్, 20 మంది సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములలో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

ఖైరతాబాద్: 91827 77671, 91827 77677

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

- తాండూర్ సీఐ కే కుమారస్వామి
- సైబర్ నేరాలపై అవగాహన

తాండూర్, జూన్ 22 : సైబర్ నేరాలపై విద్యార్థినులు అవగాహన పెంచుకోవాలని, ఆకతాయిలు వేధిస్తే వెంటనే షీటీంలకు సమాచారం అందించాలని తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే కుమారస్వామి సూచించారు. సైబర్ నేరాలు, షీటీంలపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం తాండూర్ కేజీబీవీలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులు సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు. మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం షీ టీం ఏర్పాటు చేశామని, ఏదైనా ఆపదలో ఉంటే 100 నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మోసాలకు గురైతే 1930 నంబర్‌కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రామానంద్, లక్ష్మణ్, శ్రీనివాస్, కేజీబీవీ ఇన్‌చార్జి ఎస్వో సుమన చైతన్య, ఉపాధ్యాయులు కళావతి,

తాండూర్ కేజీబీవీలో విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సీఐ కుమారస్వామి

మనీషా, సంధ్యారాణి, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్, జూన్ 22 : మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై షీ టీమ్స్ శనివారం శ్రీరాంపూర్ కేరళా మోడల్ హైస్కూల్లో విద్యార్థులకు పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ సంతోష్ పాల్గొని మాట్లాడారు. షీ టీమ్‌లపై రక్షణ, సైన్స్ ఆఫ్ సెక్యూరిటీ, సైబర్ క్రైమ్, 100 డయల్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు మల్లయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

కాసిపేట, జూన్ 22 : ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని కాసిపేట ఏఎస్ఐ బూర రవీందర్ సూచించారు. శనివారం కాసిపేటలో సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, క్రెడిట్ కార్డ్స్ సంబంధిత మోసాలు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, అడ్వర్టైజ్‌మెంట్ ఫ్రాడ్స్, లోన్‌యాప్ లు, ఓటీపీ, సైబర్ క్రైమ్ పోర్టల్, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930పై వివరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రాజేందర్, రాజు, రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

కన్నెపల్లి, జూన్ 22: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కన్నెపల్లి ఎస్ఐ గంగారాం సూచించారు. కన్నెపల్లి మండలంలోని జజ్జరవెల్లిలోని ప్రజలకు అవగాహన కల్పించారు.

చెన్నూర్ టౌన్, జూన్ 22 : చెన్నూర్ పోలీస్ ఆధ్వర్యంలో ఉమెన్ సేఫ్టీ, సైబర్ మోసాలు, ఆత్మవిశ్వాసం, ట్రాఫిక్ రూల్స్, చైతన్యపరిచేందుకు విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చెన్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నముస్తి హైస్కూల్ విద్యార్థులకు ఎస్ఐ శ్వేత ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలకు అడ్డుకట్టవేయడం, ట్రాఫిక్ రూల్స్ పాటించడం, తదితర అంశాలపై వివరించారు. పట్టుదలతో కష్టపడి ఉద్యోగాలు సంపాదించాలని సూచించారు.

నగల చోరీ కేసులో యువకుడి అరెస్ట్

మంచిర్యాల అర్బన్, జూన్ 22: బంగారం దొంగతనం కేసులో ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాశ్ తెలిపారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ముఖరాం చౌరస్తా వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న చంద్రశేఖర్ సిన్హా అనే వ్యక్తిని పట్టుకొని విచారించగా పాలిటెక్నిక్ డిప్లొమా చేస్తున్నట్లు, ఆన్‌లైన్ ఏవియేటర్ గేమ్స్‌కు అలవాటు పడి ఆ గేమ్స్ ఆడటానికి డబ్బులు లేకపోయేసరికి తన మేన మామ శంకర్ సింగ్ ఇంట్లో సూట్‌కేస్‌లో సుమారు 10 తులాల నగలను చోరీ చేసినట్లు తెలిపాడు. అతని వద్ద లభించిన బంగారం విలువ రూ.7 లక్షలు ఉంటుందన్నారు. వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ బన్సీలాల్, ఎస్ఐ ప్రశాంత్, సిబ్బంది ఉన్నారు.

అన్నదమ్ములపై కేసు నమోదు

జన్నారం, జూన్ 22 : మండల కేంద్రంలో జన్నారానికి చెందిన అన్నదమ్ములు ఎండీ ఫహిమొద్దీన్, ఎండీ ముజిబొద్దీన్ శుక్రవారం ఇంటి వద్ద రాత్రి గొడవపడ్డారు. ఫహిమొద్దీన్ భార్య సీమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజవర్ధన్ తెలిపారు. బాధితురాలు, పోలీసుల వివరాల ప్రకారం..ముజీబొద్దీన్, అజాస్ కలిసి ఫహిమొద్దీన్, అతని భార్య సీమను బూతులు తిట్టి వారిపైన దాడి చేశారు. ఆస్తి జోలికి వస్తే చంపుతామని బెదిరించారని సీమ ఫిర్యాదులో పేర్కొన్నది.

ఈజీఎస్ సామాజిక తనిఖీ

జన్నారం, జూన్ 22 :మండలంలో 29 గ్రామ పంచాయతీల్లో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు చేపట్టిన ఉపాధిహామీ పనులను జూన్ 9 వ తేదీ నుంచి 21వ తేది వరకు గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు. శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాదాడి సరోజన అధ్యక్షతన డీఆర్డీవో రాథోడ్ దత్తారాం సమక్షంలో 14వ ఉపాధి హామీ సామాజిక తనిఖీ సభను నిర్వహించారు. రూ.5,48,80,925 పనులకు ఖర్చు చేయగా సామగ్రికి రూ14,9,4,580లక్షలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు చేసిన చిన్నచిన్న తప్పులకు నోటీసులు జారీ డబ్బుల రీకవరికి ఆదేశాలు జారీ చేసినట్లు డీఆర్డీవో దత్తారాం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ శివరాం, ఎంపీడీవో శశికళ, ఎంపీవో రమేశ్, ఎంపీవో రవీందర్, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ కిరణ్, సామాజిక తనిఖీ బృందం సభ్యులు పంచాయతీ కార్యదర్శులు, రాహుల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

వేమనపల్లి, జూన్ 22 : మండలంలోని బుయ్యారం గ్రామంలోని అటవీ ప్రాంతంలో నీల్వాయి ఎస్ఐ శ్యాంపటేల్, ఎక్సైజ్ అధికారులు శనివారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.

కాసిపేటలో మండల పరిషత్ నిధులపై ఆడిటింగ్

కాసిపేట, జూన్ 22 : కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ నిధులకు సంబంధించి ఆడిటింగ్ నిర్వహిస్తున్నారు. సీనియర్ ఆడిటర్ దాసరి వెంకటరమణ ఆధ్వర్యంలో 2023-2024 ఏడాదికి సంబంధించి బిల్లులు ఆడిటింగ్ చేపట్టారు. సీసీ రోడ్లు, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర నిధులు, బిల్లులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ తిరుపతి, టైపిస్ట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఎన్నిక

కాగజ్‌నగర్, జూన్ 22: కాగజ్‌నగర్ ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ పూర్తి స్థాయి కార్యవర్గాన్ని శనివారం పట్టణంలోని బాల భారతి విద్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నుకున్నారు. కాగజ్‌నగర్ ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు అంగాల తిరుపతి, ఎండీ ఇసాక్, గంధం శ్రీనివాస్, గౌరవ సలహాదారులు జంబుల మధుకర్, శ్రీనివాస్, అధ్యక్షుడు టీ సురేందర్ రావు, ప్రధానకార్యదర్శి తిరుమల చారి, కోశాధికారి షఫీ ఉల్లా, ఉపాధ్యక్షుడు అనంతుల సురేశ్, దుస్స మహేశ్, ఈర్ల సతీశ్ కుమార్, జమీల్ అహ్మద్, అర్గనైజింగ్ సెక్రటరీ వార్ల మహేశ్, జాయింట్ సెక్రెటరీ పుల్లూరి సంతోష్, సభ్యులు జుమిడి రాజు, అబ్దుల్ సమీర్, కోడం శ్రీకాంత్, కొమ్ము విశ్వనాథ్, బోగ అనీల్, నల్లాల రాజు, బి రాజులు ఎన్నికయ్యారు.

జేఈఈ ర్యాంకర్‌కు అభినందన

వాంకిడి, జూన్ 22 : ఇటీవల విడుదలైన జేఈఈ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన దుర్గం అర్జున్ 1782 ఉత్తమ ర్యాంక్ సాధించడంతో కలెక్టర్ వెంకటేష్ ధోత్రే శనివారం విద్యార్థిని అభినందించారు. ఇక్కడ వాంకిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంపత్‌కుమార్,అధ్యాపకులు చంద్రయ్య, కిరణ్, తదితరులు ఉన్నారు.

అర్జున్‌ను శాలువాతో సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



కల్యాణ లక్ష్మి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే పీఎస్సార్

మంచిర్యాలటౌన్, జూన్ 22: మంచిర్యాలలో 154 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంచిర్యాల ఎమ్మెల్యే కే ప్రేంసాగర్‌రావు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం ఇస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు గతేడాది దరఖాస్తు చేసుకున్నవారివేనని తెలిపారు. మంచిర్యాలలో త్వరలోనే సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మిస్తామని తెలిపారు. మోదీ ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో ఇక్కడి బీజేపీ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. రామాలయం కట్టిన చోటనే బీజేపీ ఓడిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, వైస్‌చైర్మన్ సల్ల మహేశ్, కౌన్సిలర్లు, తహసీల్దార్ కే రమేశ్, ఆర్ఐ అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

నస్పూర్ మండలంలో..

సీసీసీ నస్పూర్, జూన్ 22: నస్పూర్ మున్సిపాలిటీలోని సీసీసీ సింగరేణి ఆఫీసర్స్ క్లబ్‌లో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. మున్సిపాలిటీకి చెందిన 68మందికి రూ.68లక్షల 7888 చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, వైస్ చైర్మన్ గెల్లు రజిత, తహసీల్దార్ శ్రీనివాస్, కౌన్సిలర్లు తోట శ్రీనివాస్, పూదరి కుమార్, వంగ తిరుపతి, బండి పద్మ, తెనుగు లావణ్య, కోఆప్షన్ సభ్యులు నజీర్, నాయకులు భూపతి శ్రీనివాస్, తేలేటి కిష్టయ్య, తదితరులున్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో నాకాబంది

మంచిర్యాల అర్బన్, జూన్ 22: రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ వ్యాప్తంగా శనివారం పోలీసులు నాకా బందీని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ వాహనాల తనిఖీలలో ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై జరిమానాలు విధిస్తున్నామని, ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీపీ తెలిపారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి

సిర్పూర్(టీ), జూన్ 22 : సిర్పూర్(టీ)-కాగజ్‌నగర్ ప్రధాన రహదారి పెద్దబండ గ్రామ సమీపంలోని ఓ రైస్ మిల్లు సమీపంలో కోడిపాక వెంకటేశ్ (34) అనుమానాస్పదంగా మృతి చెందినట్లు ఎస్ఐ దీకొండ రమేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం...జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముత్తారం మండలం వజనపల్లికి చెందిన కోడిపాక వెంకటేశ్ ఐదేళ్లుగా కార్పెంటర్‌గా పని చేస్తూ , మహారాష్ట్రలోని సిరోంచలోని తన అత్తగారింట్లో భార్య పిల్లలతో నివాసముంటున్నాడు. ఈ నెల 20న డ్రైవర్ జేక మహేంద్రతో కలిసి మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో కర్ర కొనుక్కొని తిరిగి 21 రాత్రి బయలుదేరారు. మార్గమధ్యలో చంద్రాపూర్ వద్ద డ్రైవర్‌కు మిత్రుడైన ప్రశాంత్‌ను వాహనంలో ఎక్కించుకున్నారు. ఈ మేరకు తిరిగి ఇంటికి వెళ్తుండగా డ్రైవర్‌కు నిద్ర రావడంతో సిర్పూర్(టీ) సమీపంలోని ఓ రైస్ మిల్లు దగ్గర వాహనాన్ని ఆపి పడుకున్నారు. క్యాబిన్‌లో స్థలం లేకపోవడంతో వెంకటేశ్ వెనుక పడుకుంటానని వెళ్లాడు. శనివారం తెల్లవారుజామున వెంకటేశ్ రక్తపు మడుగులో మృతి చెంది ఉన్నాడు. మృతుడి అన్న కోడిపాక మల్లేశ్ ఇచ్చిన ఫిరాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కౌటల సీఐ సాదిక్ పాషా, ఎస్ఐ దీకొండ రమేశ్ తెలిపారు.

పేపర్ మిల్లులో కార్మికుడికి గాయాలు

కాగజ్‌నగర్, జూన్ 22: కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లులో జరిగిన ప్రమాదంలో కార్మికుడు రాజేశంకు తీవ్రగాయాలయ్యాయి. పేపర్ మిల్లులో పేపర్ కటింగ్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తుండగా పేపర్ కటింగ్ మిషన్ అదుపుతప్పి చేతికి తగలడంతో చేయికి తీవ్ర గాయమైంది. కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు.

పేకాటరాయుళ్ల బైండోవర్

వేమనపల్లి, జూన్ 22 : ఈ నెల 19న దస్నాపూర్‌లోని తాటి వనంలో పేకాడుతున్నారనే సమాచారం మేరకు దాడి చేయగా 15 మంది పారిపోగా వారిని శనివారం అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చినట్లు నీల్వాయి ఎస్ఐ శ్యాంపటేల్ తెలిపారు. అనంతరం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు.

అర్ధరాత్రి గ్రామీణ బ్యాంకులో అలజడి

పెంచికల్ పేట్,జూన్ 22 : మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో శుక్రవారం అర్ధరాత్రి రెండున్నర మూడు గంటల ప్రాంతంలో స్థానిక గ్రామీణ బ్యాంకులో ఎమర్జెన్సీ సైరన్ మోగడంతో స్థానిక కాలనీవాసులు 100 నంబర్‌కు డయల్ చేసి తెలుపడంతో హుటాహుటిన పోలీసులు బ్యాంకు వద్దకు చేరుకున్నారు వెంటనే సంబంధిత మేనేజర్‌కు ఫోన్ చేసి బ్యాంకు వద్దకు పిలిపించి బ్యాంకును తెరిచి చూశారు. ఎవరూ కనిపించలేదు. మేనేజర్ రాజేశ్వరరావును వివరణ కోరగా అలారం మోగడంతో పోలీసులతో వచ్చి బ్యాంకును తనిఖీ చేశామని, ఎలాంటి చోరీ జరగలేదని తెలపారు. ఫాల్స్ అలారం మోగినట్లు తెలిపారు.

జేసీబీ తగిలి కూలి మృతి

మందమర్రి, జూన్ 22.ప్రమాద వశాత్తు జేసీబీ తగిలి నైతం నవీన్(36) అనే కూలీ మృతి చెందినట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. కుమ్రం భీం జిల్లా బెజ్జూర్ మండలానికి చెందిన నవీన్ పలస వచ్చి మున్సిపాలిటీ పరిధిలోని ఊరు రామకృష్ణాపూర్‌కు వెళ్లే కాలనీలో ఉంటున్నాడు. ఇటుకల తయారీ కంపెనీలో కూలీగా పని చేస్తున్నాడు. శనివారం కేకే1 సమీపంలో అటవీ ప్రాంతంలో చెక్‌డ్యాం నిర్మాణానికి ఇసుకను తీసుకువస్తుండగా ట్రాక్టర్ దిగబడింది. జేసీబీతో ట్రాక్టర్‌ను తీస్తుండగా డ్రైవర్ నిర్లక్ష్యంతో అకస్మాత్తుగా వెనుక భాగంలోకి రావడంతో నవీన్‌కు జేసీబీ బకెట్ తగిలి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు మంచిర్యాల దవాఖానకు తరలించగా నవీన్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. నవీన్ భార్య నైతం పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి

సిర్పూర్(టీ), జూన్ 22 : సిర్పూర్(టీ)-కాగజ్‌నగర్ ప్రధాన రహదారి పెద్దబండ గ్రామ సమీపంలోని ఓ రైస్ మిల్లు సమీపంలో కోడిపాక వెంకటేశ్ (34) అనుమానాస్పదంగా మృతి చెందినట్లు ఎస్ఐ దీకొండ రమేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం...జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముత్తారం మండలం వజనపల్లికి చెందిన కోడిపాక వెంకటేశ్ ఐదేళ్లుగా కార్పెంటర్‌గా పని చేస్తూ , మహారాష్ట్రలోని సిరోంచలోని తన అత్తగారింట్లో భార్య పిల్లలతో నివాసముంటున్నాడు. ఈ నెల 20న డ్రైవర్ జేక మహేంద్రతో కలిసి మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో కర్ర కొనుక్కొని తిరిగి 21 రాత్రి బయలుదేరారు. మార్గమధ్యలో చంద్రాపూర్ వద్ద డ్రైవర్‌కు మిత్రుడైన ప్రశాంత్‌ను వాహనంలో ఎక్కించుకున్నారు. ఈ మేరకు తిరిగి ఇంటికి వెళ్తుండగా డ్రైవర్‌కు నిద్ర రావడంతో సిర్పూర్(టీ) సమీపంలోని ఓ రైస్ మిల్లు దగ్గర వాహనాన్ని ఆపి పడుకున్నారు. క్యాబిన్‌లో స్థలం లేకపోవడంతో వెంకటేశ్ వెనుక పడుకుంటానని వెళ్లాడు. శనివారం తెల్లవారుజామున వెంకటేశ్ రక్తపు మడుగులో మృతి చెంది ఉన్నాడు. మృతుడి అన్న కోడిపాక మల్లేశ్ ఇచ్చిన ఫిరాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కౌటల సీఐ సాదిక్ పాషా, ఎస్ఐ దీకొండ రమేశ్ తెలిపారు.

ప్రాణం తీసిన వివాహేతర సంబంధం

సాయికిరణ్ (ఫైల్)

దహెగాం/మానకొండూర్ జూన్ 22: వివాహేతర సంబంధం ఒకరి హత్యకు దారితీసింది. గత ఏప్రిల్ 18న సిద్దిపేటకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయల్దేరిన మానకొండూర్‌కు చెందిన అనంతోజు సాయికిరణ్ (29) తెల్లారే ఆసిఫాబాద్ జిల్లా దహేగాంలో హత్యకు గురయ్యాడు. శనివారం ఓ పాడుబడ్డ బావిలో కుళ్లిన స్థితిలో మృతదేహాన్ని గుర్తించారు. వివాహేతర సంబంధం కలిగిన మహిళ కుటుంబీకులే హతమార్చినట్లు విచారణలో తేలింది. మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ వివరాల ప్రకారం.. మానకొండూర్‌కు చెందిన సాయికిరణ్ 2016లో అదే గ్రామానికి చెందిన అనూషను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి కొడుకు ఆదర్శ్(6), కూతురు ఆరాధ్య(4) సంతానం. నాలుగేండ్ల క్రితం సాయికిరణ్ తన భార్యతో కలిసి సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కొండాపూర్‌లోని ఓ ఫ్లాట్‌ఫామ్‌లో పనిచేసేందుకు వెళ్లాడు. ఆసిఫాబాద్ జిల్లా దహెగాంకు చెందిన సునీత-శ్రీనివాస్ దంపతులు అక్కడే పనిచేస్తున్నారు. ఈ క్రమంలో సాయికిరణ్‌కు సునీతతో వివాహేతర సంబంధం ఏర్పడ్డది. ఈ విషయంలో ఇరు కుటుంబాల్లో గొడవలు జరిగాయి. దీంతో ఏడాది క్రితం సాయికిరణ్ దంపతులు మానకొండూర్‌కు తిరిగివచ్చారు. ఇక్కడే వడ్రంగి పనిచేస్తూ జీవిస్తున్నాడు. గత ఏప్రిల్ 18న సిద్దిపేటలో పని ఉందని తన భార్యకు చెప్పి వెళ్లిన సాయికిరణ్ తిరిగి రాలేదు. దీంతో భార్య ఫిర్యాదు చేయగా మానకొండూర్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అయితే ఇంటి నుంచి వెళ్లిన సాయికిరణ్ అదేరోజు కొండాపూర్‌లోని ఫ్లాట్‌ఫామ్‌కు వెళ్లి సునీతతో గొడవపడ్డాడు. దీంతో ఆమె తన భర్త, పిల్లలతో కలిసి దహెగాంకు వెళ్లిపోయింది. మరునాడు సాయికిరణ్ దహెగాంకు వెళ్లడంతో సునీత అమె భర్త శ్రీనివాస్, తండ్రి, మేనమామ కలిసి సాయికిరణ్‌పై కర్రలతో దాడి చేసి చంపేశారు. మృతదేహాన్ని గ్రామ శివారులోని ఓ పాడుబడ్డ బావిలో పడేశారు. పోలీసుల విచారణలో సాయికిరణ్‌ను చంపినట్లు సునీత, అమె భర్త శ్రీనివాస్ అంగీకరించడంతో శనివారం పోలీసులు బావినుంచి మృతదేహాన్ని వెలికి తీశారు. పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉండడంతో అక్కడే పోస్టుమార్టం నిర్వహించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు.

కేంద్ర మంత్రిని కలిసిన టీఎన్జీవో నాయకులు

మంత్రికి పూల మొక్కను అందజేస్తున్న టీఎన్జీవో నాయకులు

హాజీపూర్, జూన్ 22 : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను శనివారం కరీంనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ (టీఎన్జీవో) ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి భూముల రామ్మోహన్, రాష్ట్ర కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేశారు. వీరి వెంట మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, అర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, కోశాధికారి అనుముల సతీశ్ కుమార్ తదితరులున్నారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీ

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూన్ 22 : బడి బాట కార్యక్రమంలో భాగంగా ఆసిఫాబాద్ మండలంలోని బాబాపూర్ రౌట సంకెపల్లి ప్రభుత్వ పాఠశాలలలో శనివారం ఎంపీపీ అరిగెల మల్లికార్జున యాదవ్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. వీరి వెంట ఎంపీటీసీ సత్రవేణి మల్లేశ్ సావిత్రి ఎంఈవో మనుకుమార్, సత్రవేణి రాజన్న పటేల్ కిషన్, పోల్కర్ బీజ్జు, కిరణ్, మల్లి కార్జున్, సురేందర్, ఉప